ఇల్లు కూల్చివేతతో వీధినపడ్డ నిరుపేద కుటుంబం

తాండూరు, డిసెంబర్ 20: టౌన్ ప్లానింగ్ అధికారులు ఇల్లును కూల్చి వేయగా ఓ నిరుపేద కుటుంబం వీధిన పడిన సంఘటన తాం డూరు పట్టణంలో శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... తాండూరు పట్టణం ఎన్టీఆర్ కాలనీ వార్డు నెంబర్ 7లో మున్సిపల్ పార్కు స్థలం ఉన్నది. కొన్నేళ్ల క్రితం హసీనా బేగం ఇక్కడ ఇల్లు నిర్మించుకొని భర్త, ఇద్దరు కూతుళ్లతో నివాసముంటుంది. మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు తాజాగా పార్కు స్థలంలో ఇల్లు ఉన్నట్లు గుర్తించి కూల్చి వేయడంతో నిరుపేద కుటుంబం వీధిన పడింది. పార్కు ప్రహరీ నిర్మాణానికి తీసుకునే చర్యల్లో భాగంగా పార్కు స్థలంలోని ఇల్లు కూల్చివేసినట్లు అధికారులు తెలిపారు.

పైసా పైసా కూడబెట్టుకొని నిర్మించుకొన్న ఇల్లు కూల్చివేయడంతో తాము వీధిన పడ్డామని బాధితులు కన్నీటి పర్యంతమయ్యారు. ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తామని చెప్పిన నాయకులు ఇంతవరకు ఆ దిశగా చర్యలు తీసుకోలేదన్నారు. ఇందిరమ్మ ఇల్లు రాక ముందే తాము ఇల్లును కోల్పోవడంతో తమ బతుకు రోడ్డున పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించి ఆదుకోవాలని వేడుకొంటున్నారు.

బుల్‌డోజర్‌తో ఇల్లును కూల్చివేయిస్తున్న దృశ్యం

బాధిత కుటుంబం కన్నీటి పర్యంతం

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పరిగి, డిసెంబర్ 20: ఈనెల 21వ తేదీ శనివారం పరిగి మండలంలోని రంగంపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో 11 కేవీ ఫీడర్ మరమ్మతుల వల్ల ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు రూప్‌ఖాన్ పేట్, బాబాపూర్, చిగురాల్‌పల్లి, గోవిందాపూర్, లక్నాపూర్, మిట్టకోడూర్, ఇబ్రహీంపూర్, రూప్‌సింగ్‌తండా, హీర్యానాయక్ తండా, గడిసింగాపూర్, షోండేపూర్, రంగంపల్లిలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ హరిక్రిష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఆయన కోరారు.

మనోధైర్యం నింపేందుకు శిబిరాలు దోహదం

విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న మయూర్

పరిగి, డిసెంబర్ 20: విద్యార్థులలో మనోధైర్యం నింపేందుకు శిక్షణా శిబిరాలు ఎంతగానో తోడ్పడతాయని పరిగి మున్సిపాలిటీ పరిధిలోని విద్యారణ్యపురిలో గల సాంఘిక సంక్షేమ గురుకులం ప్రిన్సిపాల్ థామస్‌రెడ్డి పేర్కొన్నారు. వాయిస్ ఫోర్ గర్ల్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురుకులంలో విద్యార్థులకు పది రోజులపాటు కార్యాచరణ ఆధారిత విద్యా శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అత్యంత గందరగోళంగా, కష్టతరమైన సమయంలో వారు సమస్యలను వ్యక్తిగతంగా ఎదుర్కొనేలా మానసిక స్థైర్యం పెంపొందించేందుకు ఈ శిబిరాలు దోహదం చేస్తాయన్నారు. వారి హక్కులను సంరక్షించుకోవడంలో సమర్థతను పెంపొందించడం జరిగిందన్నారు. పది రోజుల శిక్షణా శిబిరం లింగ సమాన సమాజాన్ని నిర్మించే క్రమంలో విద్యార్థుల పాత్రను నేర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షకుడు మయూర్, విద్యార్థులు పాల్గొన్నారు.

అమిత్‌షా క్షమాపణలు చెప్పాల్సిందే..

- జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు
- అంబేద్కర్ విగ్రహాలకు క్షీరాభిషేకాలు

వికారాబాద్‌లో నిరసన తెలుపుతున్న నాయకులు

దౌల్తాబాద్‌లో..

వికారాబాద్, డిసెంబర్ 20: పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్‌షా తన మాటలు వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని ధర్మసమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ రవీందర్ మహారాజ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి, నల్ల బ్యాడ్జీ లతో నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కో కన్వీనర్లు వెంకటేశ్, మల్లికార్జున్, వివిధ మండల నాయకులు శివ, శేఖర్, రాజు, సత్యం, నర్సింలు, గోపీచంద్, ప్రవీణ్ పాల్గొన్నారు.

పరిగి: అంబేద్కర్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను జాతీయ అంబేద్కర్ అవార్డు గ్రహీత కోళ్ల యాదయ్య, మండల అంబేద్కర్ సంఘాల అధ్యక్షుడు సయ్యద్‌పల్లి రాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రయ్య, జీవీఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌లు ఖండించారు. కేంద్రం హోం మంత్రి అమిత్ షా వెంటనే క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం పరిగిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నిరసన తెలిపారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దహనం చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలు సరైంది కాదన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు విజయ్‌కుమార్, రాములు, చందు, ప్రవీణ్, లక్ష్మణ్, శ్రీను, జంగయ్య, వెంకటయ్య, ప్రేమ్‌కుమార్, రాజేశ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

దోమ: కేంద్రహోం శాఖ మంత్రి అమిత్‌షా అంబే ద్కర్ పై చేసిన అనుచిత వాఖ్యాలకు నిరసనగా చౌడాపూర్ మండల కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహానికి మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు వెంక టేశ్ మండల అంబేద్కర్ సంఘాల సభ్యులతో కలిసి క్షీరాభిషేకం చేశా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమిత్‌షా తన వ్యా ఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పకపోతే బీజేపీకి తగిన గుణ పాఠం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అశోక్, గ్రామ అధ్యక్షుడు ప్రభు, సభ్యులు గంగ్యా నాయక్, లక్ష్మణ్, జంగయ్య, భరత్, ఇబ్రహీమ్,బాలు, జహాంగీర్, అక్బర్, నసీమ్ పాల్గొన్నారు.

దౌల్తాబాద్: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ యువజన సంఘాల అధ్వర్యంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా కొడంగల్ తాలూకా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు రమేశ్ బాబు మాట్లాడుతూ అమిత్‌షా వెంటనే క్షమాపణ చెప్పాలని, ఆయనను పదవి నుంచి తొలగించాలని బడిమాండ్ చేశారు.లేని పక్షంలో అందోళన ఉధృతం చేస్తామని హెచ్చరిచారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నేతలు నరోత్తంరెడ్డి, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

చౌడాపూర్ మండల కేంద్రంలో..

పరిగిలో..

పీహెచ్‌సీని సందర్శించిన డీఎంహెచ్‌వో

దవాఖాన ఆవరణలో సిబ్బందితో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో

నవాబుపేట, డిసెంబర్ 20: మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి వెంకటరమణ శుక్రవారం సందర్శించారు. అక్కడి పరిస్థితులను డాక్టర్ రోహిత్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. దవాఖాన బిల్డింగ్ పైన జరిగిన రిపేరు పనులను సిబ్బంది ఉండే గదుల స్థితిగతులను అడుగగా వర్షాకాలం చాలా ఇబ్బందిగా ఉంటుంది, కొత్త బిల్డింగ్ అయితే బావుంటుందని డాక్టర్ రోహిత్ తెలుపగా పై అధికారుల దృష్టికి తీసుకువెళ్తానని డీఎంహెచ్‌వో సమాధానం ఇచ్చారు. సిబ్బంది ఏమైన అవసరం ఉందా తదితర విషయాలపై చర్చించారు.

నైపుణ్యం పెంపుదల కోసం ఆంగ్ల ఒలింపియాడ్

ఆంగ్ల ఒలింపియాడ్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఎంఈవో అంజిలయ్య

మర్పల్లి, డిసెంబర్ 20: విద్యార్థులకు ఆంగ్ల నైపుణ్యాన్ని పెంపొందించడానికి ఆంగ్ల ఒలింపియాడ్‌ను నిర్వహిస్తున్నట్లు ఎంఈవో అంజిలయ్య తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాలలో ఆంగ్ల ఒలింపియాడ్ పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఆంగ్ల నైపుణ్యాన్ని పెంపొందించడానికి పోటీ పరీక్షలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఈ పరీక్షలు పాఠశాల, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో ఆంగ్ల ఉపాధ్యాయులు ప్రేమ్‌కుమార్, సరిత, వెంకటయ్య, నీలకంఠం, శ్రీనివాస్ పాల్గొన్నారు

ఘనంగా రామానుజన్ జయంతి

సర్టిఫికెట్లను అందజేసిన అనంతరం విద్యార్థులతో ఉపాధ్యాయులు

నవాబుపేట, డిసెంబర్ 20: మండల పరిధిలోని చించల్‌పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస్ రామానుజన్ జయంతిని హెచ్ఎం పాండు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల గణిత శాస్త్ర ప్రాజెక్ట్‌ల రూపకల్పనకు ఒక రోజు ముందుగానే ఉపాధ్యాయులు చెప్పగా వాటిల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రోత్సాహక సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి అబ్దుల్ రహమాన్ మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు ఇచ్చిన ప్రాజెక్ట్‌లను అతి తక్కువ సమయంలోనే తయారు చేసుకుని పాఠశాల ఆవరణలో ప్రదర్శనకు ఉంచడం చాలా ఆనందించ దగ్గ విషయామన్నారు. అనంతరం గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస్ రామానుజన్ గణితంలో చూపిన ప్రతిభను సందర్భానుసారంగా విద్యార్థులకు గుర్తుజేసి ఉత్తేజాన్ని నింపారు. విద్యార్థులు చేసిన ప్రాజెక్ట్‌లను ఎంఈవో ప్రత్యేకంగా పరిశీలించి ప్రతిభ చూపిన వారికి బహుమతులను ప్రదానం చేశారు.

మున్సిపాలిటీలో విలీనం చేయొద్దు

సుల్తాన్‌పూర్‌లో ఎంపీడీవో కరీం ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహిస్తున్న దృశ్యం

పరిగి, డిసెంబర్ 20 :తమ గ్రామాన్ని పరిగి మున్సిపాలిటీలో విలీనం చేయరాదని మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామస్తులు కోరారు. శుక్రవారం జరిగిన గ్రామసభకు ఎంపీడీవో కరీం హాజరై గ్రామస్తుల అభిప్రాయాలు సేకరించారు. ఇందులో అత్యధికంగా తమ గ్రామాన్ని పరిగి మున్సిపాలిటీలో విలీనం చేయరాదని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు వారి అభిప్రాయాలను అధికారులు తీసుకున్నారు.

కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే

పూడూరు,డిసెంబర్ 20 : ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఎలాంటి తప్పులు జరుగకుండా చూడాలని ఎంపీడీవో పాండు పేర్కొన్నారు. శుక్రవారం పూడూరు మండలం మన్నెగూడ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలు ఇంటికి వచ్చిన అధికారులకు పూర్తి సమాచారం ఇచ్చి వారికి సహకరించాలని వివరించారు. అధికారులకు ఎలాంటి సమస్యలు తలెత్తిన వెంటనే తమ దృష్టికి తీసుకు రావాలని తెలిపారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి మాణిక్యం ఉన్నారు.

బషీరాబాద్: ఇందిరమ్మ ఇండ్ల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని బషీరాబాద్ తహసీల్దార్ వై. వెంకటేశ్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని మైల్వార్ గ్రామంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. అనంతరం అండన్‌వాడీ కేంద్రంలో, జడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

బంట్వారం/కోట్‌పల్లి : మండలంలోని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే జోరుగా కొనసాగుతున్నది. శుక్రవారం నాటికి మండల కేంద్రంలో 378 లబ్ధిదారుల వివరాలు సేకరించినట్లు కార్యదర్శి గోపాల్ చెప్పారు. మొత్తం 1141 దరఖాస్తులు వచ్చాయని, మిగతా వాటిని పరిశీలిస్తామన్నారు. ఇదే తరహాలో ప్రతి గ్రామంలో అధికారులు సర్వే ను ముమ్మరం చేశారు. అయితే మొబైల్ ఆప్‌లో వివరాలను నమోదు చేయాల్సి ఉండగా, పలు సందర్భాల్లో నెట్‌వర్క్ ఇబ్బందులు వస్తున్నాయని, సాఫీగా సాగడం లేదని సర్వే నిర్వాహకులు తెలిపారు.

మర్పల్లి: ఇందిరమ్మ ఇండ్ల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో రాజమల్లయ్య అన్నారు.. శుక్రవారం మండలంలోని పట్లూర్ గ్రామంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించారు.. అలాగే ఉర్దు పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనానికి వాడే బియ్యాన్ని పరిశీలించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి గోపాల్, కారోబార్ నర్సింహులు, గ్రామస్తులు ఉన్నారు..

ధారూరు: ఇందిరమ్మ ఇండ్ల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో నర్సింహులు అన్నారు. శుక్రవారం ధారూరు మండలంలోని అంతారం, మోమిన్‌కలాన్, నాగారం గ్రామాల్లో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఆయన వెంట మండల పంచాయతీ అధికారి షఫీఉల్లా ఖాన్, కార్యదర్శులు ఉన్నారు.

ఆర్టీసీ ఆధ్వర్యంలో కర్టసీ డే ..

ప్రయాణికులకు పుష్పాలు అందజేస్తున్న డిపో మేనేజర్ కరుణ శ్రీ

పరిగి, డిసెంబర్ 20 ః ఆర్టీసీ ఆధ్వర్యంలో శుక్రవారం పరిగి బస్టాండ్‌లో కర్టసీ డే వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఆర్టీసీ బస్సులలో ప్రయాణిస్తున్న వారికి పరిగి డిపో మేనేజర్ కరుణ శ్రీ, ఎస్‌టీఐ సోమ్లానాయక్‌లు పుష్పాలు అందజేశారు. ఆర్టీసీ బస్సులలో ప్రయాణిస్తున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేయడంతోపాటు బస్సులలో ప్రయాణం ద్వారా సురక్షితంగా గమ్యం చేర్చడం జరుగుతుందని అన్నారు. తద్వారా ఆర్టీసీపై ప్రజలలో మరింత నమ్మకం పెరిగిందని డిపో మేనేజర్ తెలిపారు. సంస్థ పురోభివృద్ధికి ప్రయాణీకులు సహకరించాలని ఆమె కోరారు.

రేపు అంతర్ జిల్లా చాంపియన్‌షిప్ సెలక్షన్స్

వికారాబాద్, డిసెంబర్ 20 : వికారాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో 50వ జూనియర్ అంతర్ జిల్లా ఛాంపియన్‌షిప్ సెలెక్షన్స్ ఆదివారం నిర్వహిస్తున్నట్లు కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పరశురాంనాయక్, వినోద్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు తెలంగాణ మాడల్ స్కూల్ ఏన్కపల్లి, పూడూరు మండల పరిధిలో జరుగుతాయన్నారు. ఈ సెలెక్షన్స్‌లో ఎంపికైన క్రీడాకారులను జనగాం జిల్లాలో జరగబోయే 50వ అంతర్ జిల్లా ఛాంపియన్‌షిప్‌లో వికారాబాద్ నుంచి పాల్గొంటారని తెలిపారు. బరువు 70కిలోలు, 2005 జనవరి 12 తర్వాత జన్మించి ఉండాలన్నారు. ఆధార్/ 10వ తరగతి మెమో ఉండాలని తెలిపారు. మరిన్ని వివరాలకు వెంకట్ (పీడీ) తెలంగాణ మాడల్ స్కూల్, ఏన్కపల్లి, పూడూర్ మండలం 8501062861, తిర్మల్ : 9701225929 నంబర్లలో సంప్రదించాలన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★**I, AMJAD KHAN** S/o MOHAMMED ABDUL SAMAD KHAN, R/o. 2-1-184/6A, Shaipur, Tandur, Vikarabad Dist., T.S. Have change my name to **MOHAMMED AMJAD KHAN** NT-338833

★**I, JAVED KHAN** S/o MOHAMMED ABDUL SAMAD KHAN, R/o. 2-1-184/6A, Saipur, Tandur, Vikarabad Dist., T.S. Have change my name to **MOHAMMED JAVEED KHAN** NT-338833

★**I, ABDUL SAMAD KHAN** S/o JAMALUDDIN KHAN, R/o. 2-1-184/6A, Shaipur, Tandur, Vikarabad Dist., T.S. Have change my name to **MOHAMMED ABDUL SAMAD KHAN** NT-338833

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ధారూరు, డిసెంబర్ 20: మండల పరిధిలోని కెరెల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పూర్వ విద్యార్థి తలారి సంజీవ్ శుక్రవారం టై, బెల్టులు, ఐడీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయనను ఉపాధ్యాయులు, తోటి మిత్రులు అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు చెన్నయ్య, ఉపాధ్యాయులు రాంచంద్రయ్య, వెంకట్‌రెడ్డి, అనిత, వనిత, సునీత, యాదయ్య, శ్రీలత, వెంకటేష్, విజయలక్ష్మీ, నరేశ్, చంద్రశేఖర్ ఉన్నారు.

దోమ, డిసెంబర్ 20: కులకచర్ల మండల పరిధిలోని ముజాహిద్‌పూర్ తెలంగాణ ఆదర్శ పాఠశాల వృత్తి విద్య (ఒకేషనల్) విద్యార్థులు వృత్తి విద్యలో భాగంగా శుక్రవారం పరిగి పట్టణంలోని రాయల్ బ్యూటీ పార్లర్‌ను సందర్శించి పార్లర్‌లోని సిబ్బంది ద్వారా సౌందర్య ఉత్పత్తులు వాటి ఉపయోగాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతిహెప్సిబా, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఒకేషనల్ ఉపాధ్యాయులు భార్గవి రెడ్డి, నరేశ్, లక్ష్మీకుమారి తదితరులు పాల్గొన్నారు.

బాలిక అపహరణ కేసులో యువకుడికి రిమాండ్

దోమ, డిసెంబర్ 20: బాలిక అపహరణకు పాల్పడ్డ యువకుడిని రిమాండ్‌కు తరలించినట్లు కులకచర్ల ఎస్సై అన్వేష్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ మొదటి వారంలో కులకచర్ల మండల కేంద్రానికి చెందిన బాలికను దోమ మండలం గొడుగోనిపల్లి గ్రామానికి చెందిన నరేశ్ అనే యువకుడు అపహరించాడు. ఈ విషయమై బాలిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయగా ఆచూకీ తెలుసుకున్న పోలీసులు సదరు యువకుడిపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని పరిగి సబ్ జైల్‌కు తరలించినట్లు ఎస్సై అన్వేష్‌రెడ్డి తెలిపారు.

తాండూరు రూరల్, డిసెంబర్ 20: వికారాబాద్ మాజీ జడ్పీటీసీ ప్రమోదినీ తాండూరు పట్టణంలోని గంజ్‌లో వెలసిన శ్రీరేణుకా ఎల్లమ్మ జాతరలో పాల్గొని, దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని అల్లాపూర్‌లో జరిగిన అయ్యప్ప పడి పూజలో పాల్గొన్నారు. ఆమె వెంట తాండూరు నియోజకర్గ బీఆర్ఎస్ మహిళా కన్వీనర్ శకుంతల ఉన్నారు.

పరిగి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలి

పరిగి, డిసెంబర్ 20: పరిగి నియోజక వర్గాన్ని నూతన రెవెన్యూ డివిజన్‌గా ఏర్పా టు చేయాలని టీజేఏసీ జిల్లా చైర్మన్ ముకుంద నాగేశ్వర్ ఒక ప్రకటనలో డిమాం డ్ చేశారు. ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం నూతన రెవెన్యూ డివి జన్‌లు, మం డలాలు, గ్రామపంచాయతీలు ఏర్పాటు చేస్తున్న తరుణంలో పరిగి నియో జకవ ర్గాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. నియోజక వర్గంలో కం కల్, దిర్సంపల్లి లేదా దాదాపూర్, వెన్న చేడ్, మరికల్ నూతన మండలాలుగా ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

నూతన ఎస్ఐగా అబ్దుల్ గఫార్ బాధ్యతలు..

బంట్వారం/కోట్‌పల్లి, డిసెంబర్ 20 : కోట్‌పల్లి మండల నూతన ఎస్ఐగా అబ్దుల్ గఫార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న స్రవంతి వికారాబాద్‌కు స్థాన చలనం చేయగా, ఆమె స్థానంలో వికారాబాద్ ఎస్పీ కార్యాలయంలో పని చేస్తున్న ఆయన ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ, ప్రజలకు ఎప్పుడూ అందు బాటులో ఉంటూ మంచి సేవలు అందిస్తామని చెప్పారు. అనంతరం జిల్లా ఎస్పీ నారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు,
వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు
మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/శంకర్‌పల్లి
తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962